క్లుప్తంగా

నేడు, రేపు ఓటరు నమోదు శిబిరాలు

నకరికల్లు: ఓటరు నమోదుకు గాను ఈ నెల 2, 3 తేదీలలో అన్ని గ్రామాల్లోను ప్రత్యేక శిబిరాలు నిర్వహించనున్నట్లు తహసీల్దార్ కె.నగేష్ శుక్రవారం తెలిపారు. మండలంలోని అన్ని పోలింగ్‌కేంద్రాల్లో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు బీఎల్‌ఓలు అందుబాటులో ఉంటారని అన్నారు. మొత్తం 63 పోలింగ్‌బూత్‌లలో బీఎల్‌ఓలు కొత్త ఓటర్ల నమోదు, మార్పులు, చేర్పులు, అభ్యంతరాలు స్వీకరిస్తారని అన్నారు. సంబంధిత దరఖాస్తులను అందజేసి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

సవరణలపై ప్రత్యేక శిబిరాలు

ముప్పాళ్ళ: భారత ఎన్నికల సంఘం, పల్నాడు జిల్లా ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు ఈ నెల 2, 3 తేదీల్లో ఓటర్ల జాబితా సవరణలపై ప్రత్యేక శిబిరాలు నిర్వహించనున్నట్లు తహసీల్దార్ ఎం.భవానిశంకర్ శుక్రవారం తెలిపారు. ఆయా తేదీల్లో మండల పరిధిలోని 44పోలింగ్ కేంద్రాల్లో బీఎల్‌వోలు అందుబాటులో ఉండి ఓటర్ల నమోదు, జాబితాల సవరణలు చేయాలన్నారు. కొత్తగా ఓటు హక్కు పొందేందుకు అర్జీలు అందించవచ్చన్నారు. ఓటరు జాబితాలో పేర్లు, అడ్రస్‌లు తప్పులు ఉన్నట్లయితే ఫారం–8 ద్వారా సవరణకు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు.

సవరణలపై ప్రత్యేక శిబిరాలు

సత్తెనపల్లి: భారత ఎన్నికల సంఘం, పల్నాడు జిల్లా ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు సత్తెనపల్లి పట్టణం, మండలంలోని అన్ని పోలింగ్ కేంద్రాల్లో ఈ నెల 2, 3 తేదీల్లో ఓటరు జాబితా సవరణలపై ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేయడం జరిగిందని మున్సిపల్ కమిషనర్ కొలిమి షమ్మి, సత్తెనపల్లి తహసీల్దార్ ఎస్.సురేష్ శుక్రవారం వేర్వేరుగా తెలిపారు. పోలింగ్ కేంద్రాల్లో బీఎల్‌వోలు ఓటర్ల జాబితా పరిశీలన, చేపడతారని, మార్పులు, చేర్పులు, తొలగింపులు చేస్తారన్నారు. కొత్తగా ఓటు నమోదు చేయించుకోదలచిన వారు సంబంధిత పత్రాలతో దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని వారు కోరారు.

ఆలయంలో ప్రత్యేక పూజలు


చాగంటివారిపాలెం(ముప్పాళ్ళ): మండలంలోని చాగంటివారిపాలెం గ్రామంలో ఈ నెల 2వ తేదీన జరగనున్న అంకాలమ్మతల్లి దేవాలయంలో శిలావిగ్రహ పునఃప్రతిష్ఠామహోత్సవంలో భాగంగా శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం విశ్వక్సేనపూజ, పుణ్యాహవాచన, వాస్తుపూజ, వాస్తుహోమం, అగ్నిప్రతిష్ఠాపన, పంచామృతస్నపన, పంచగంగాధివాసం, సాయంత్రం ప్రభూత బలిహరణ, ధాన్యాధివాసం, శాంతిహోమం నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు.

లింగ వివక్షపై అవగాహన



రాజుపాలెం: మగ పిల్లలను, ఆడ పిల్లలను తల్లిదండ్రులు సమాన దృష్టితో చూడాలని మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ మర్రి సుబ్బారెడ్డి అన్నారు. మండలంలోని గణపవరంలో జెండర్‌పై అవగాహన సమావేశం శుక్రవారం నిర్వహించారు. అనంతరం ప్రతిజ్ఞ చేయించారు. గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ రాజేశ్వరిచంద్రమౌళి, సర్పంచ్ బి.నాగమల్లేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి మహంకాళమ్మ, సీసీ కె.విజయమ్మ, సచివాలయ సిబ్బంది, అంగన్‌వాడీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

అనాథ వృద్ధులకు దుప్పట్లు పంపిణీ



సత్తెనపల్లి: పట్టణంలోని వడ్డవల్లి శాలివాహన నగర్‌లో గల మాతృశ్రీ మొల్లమాంబ వృద్ధాశ్రమంలో అనాథ వృద్ధులకు మాగులూరి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు, ఎన్నారై మాగులూరి భానుప్రకాష్ సహకారంతో శుక్రవారం దుప్పట్లు పంపిణీ చేశారు. మొత్తం 30 మంది వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేసి అన్న సంతర్పణ నిర్వహించారు. కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రతినిధులు, ఆశ్రమ నిర్వాహకులు, తదితరులున్నారు.

ప్రభుత్వ పాఠశాలకు ఫర్నిచర్ అందజేత

దాచేపల్లి : జిల్లా పరిషత్ హైస్కూల్ అభివృద్ధికి సహకరిస్తామని సాగర్ సిమెంట్స్ ప్లాంట్ హెడ్ బిక్షారెడ్డి అన్నారు. మండలంలోని గామాలపాడు జెడ్పీ హైస్కూల్‌కు సాగర్ సిమెంట్స్ ఆధ్వర్యంలో రూ.1.50 లక్షల విలువ చేసే ఫర్నిచర్, కంప్యూటర్స్, ఇతర సామగ్రి శుక్రవారం అందజేశారు. రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలను ప్రభుత్వం అభివృద్ధి చేయటం అభినందనీయమని బిక్షారెడ్డి చెప్పారు. ప్రభుత్వ పాఠశాలలు గతంలో అధ్వానంగా ఉన్నాయని, ప్రస్తుత ప్రభుత్వం ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి వేలకోట్లతో ఆధునీకరించిందన్నారు. కార్యక్రమంలో జీఎం సత్యసాయి, ప్రతినిధి రామకృష్ణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జగనన్న రావాలి.. నవరత్నాలు కొనసాగాలి



నెమలికల్లు సచివాలయంలో డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరిస్తున్న దృశ్యం



ఉప్పలపాడులో మాట్లాడుతున్న సీనియర్ నాయకులు పక్కాల సూరిబాబు



ఎర్రబాలెంలో డిస్‌ప్లేబోర్డు ఆవిష్కించిన జెడ్పీటీసీ సభ్యురాలు జమీలాగపూర్, ఎంపీపీ,పార్టీ కన్వీనర్

ఎర్రబాలెం(క్రోసూరు): పేదలకు అండగా నిలిచిన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రానికి ఎంతో అవసరమని, ఆయన అమలు చేస్తున్న నవరత్నాలు కొనసాగాలని ప్రజలందరూ కోరుకుంటున్నారని క్రోసూరు జెడ్పీటీసీ సభ్యురాలు షేక్ జమీలాగపూర్ అన్నారు. శుక్రవారం మండలంలోని క్రోసూరు పంచాయతీలోని ఎర్రబాలెం సచివాలయం–3లో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం మండల పార్టీ కన్వీనర్ వెలది అప్పారావు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అనినీతికి అవకాశం లేకుండా పేదలకు సంక్షేమ పథకాల నగదు నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లోకి చేరుతుండటం ఎంతో సంతోషాన్నిస్తుందని అన్నారు. అన్ని వర్గాల ప్రజలు మరోసారి సీఎంగా జగన్‌మోహన్‌రెడ్డి, ఎమ్మెల్యేగా శంకరరావును ఆశీర్వదించాలని అన్నారు. అనంతరం సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులకు సంబంధించిన డిస్‌ప్లే బోర్డు ఆవిష్కరించారు. వైఎస్సార్‌సీపీ జెండా ఎగురవేశారు. కార్యక్రమంలో ఎంపీపీ పి.కోటయ్య, సచివాలయ కన్వీనర్ సయ్యద్ అబ్దుల్ రహీం, సొసైటీ అధ్యక్షుడు అనుముల కోటిరెడ్డి, టి.అప్పిరెడ్డి, క్రోసూరు పట్టణ పార్టీ అధ్యక్షుడు షేక్ ఖాదర్, వార్డు మెంబర్ చలపతిరావు, నాగలక్ష్మీ, ధర్మరాజు, వెంకయ్య, రామాంజనేయులు, హనుమంతరావు, అచ్చయ్య, శ్రీను, అమరయ్య పాల్గొన్నారు.

విప్లవాత్మక పాలనకు జగనే రావాలి
నిమ్మకాయల రాజనారాయణ

సత్తెనపల్లి: దేశ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా విప్లవాత్మక పాలన అందిస్తున్న వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి మళ్లీ ముఖ్యమంత్రిగా ఆంధ్రప్రదేశ్‌కు రావాలని గుంటూరు మిర్చి యార్డ్ చైర్మన్ నిమ్మకాయల రాజనారాయణ అన్నారు. రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు ఆదేశాల మేరకు పట్టణంలోని 17,18 వార్డులకు సంబంధించి 12వ సచివాలయంలో శుక్రవారం నిర్వహించిన ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. విద్య, వైద్యంతో పాటు అనేక సంక్షేమ పథకాలతో శాశ్వతమైన అభివృద్ధి పనులు చేపడుతూ మంచి పాలన అందిస్తున్న జగన్‌మోహన్ రెడ్డికి ప్రజలంతా అండగా నిలవాలన్నారు. పేదల అభివృద్ధి, సంక్షేమం జగనన్నతోనే సాధ్యమన్నారు. వైఎస్సార్ సీపీ నియోజకవర్గ సీనియర్ నాయకుడు పక్కాల సూరిబాబు మాట్లాడుతూ రాష్ట్రంలో పేదల అభివృద్ధి కోసం ఆలోచించేది సీఎం జగన్‌మోహన్ రెడ్డి మాత్రమేనన్నారు. చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు చల్లంచర్ల సాంబశివరావు మాట్లాడుతూ దేశంలోనే ఈ విధంగా సంక్షేమ పథకాల అందించిన ఒకే ఒక్క ముఖ్యమంత్రి వైఎస్ జగన్ అన్నారు. సంక్షేమ పథకాలు, అభివృద్ధి నిర్విరామంగా కొనసాగాలంటే మళ్లీ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌ను గెలిపించాలని కోరారు. ముందుగా 17,18 వార్డుల పరిధిలో నాలుగున్నర ఏళ్లలో జరిగిన రూ.27,34,12,552 అభివృద్ధి, సంక్షేమ వివరాల బోర్డును ఆవిష్కరించారు. వైఎస్సార్ సీపీ జెండాను ఎగురవేశారు. వార్డులో బస చేసేందుకు ఉపక్రమించారు. కార్యక్రమంలో 17, 18 వార్డుల కౌన్సిలర్లు సెగ్గెం పద్మావతి, తోట వెంకట సుధారాణి, మున్సిపల్ వైస్ చైర్మన్ రమావత్ కోటేశ్వరావునాయక్, పట్టణ పార్టీ అధ్యక్షుడు షేక్ మౌలాలి, వాణిజ్య విభాగం జిల్లా అధ్యక్షుడు అచ్యుత శివప్రసాద్, నాయకులు సెగ్గెం వెంకటేశ్వరరావు, తోట వెంకటేవ్వరరావు, అవ్వారు శ్రీనివాసరావు, తుమ్మల వెంకటేశ్వరరావు, రాజవరపు శివనాగేశ్వరరావు, శిరిగిరి వెంకట్రావు, రాజవరపు నరసింహారావు, మొదుగుల వెంకటేశ్వర్లు, సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు, కార్యకర్తలు తదితరులున్నారు.

నెమలికల్లులో పల్లెకుపోదాం

అమరావతి: మండల పరిధిలోని నెమలికల్లు గ్రామ సచివాలయంలో పల్లెకుపోదాం (వై ఏపీ నీడ్స్ జగన్) కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు భవిరిశెట్టి హనుమంతరావు ప్రారంభించి సచివాలయంలో ఏర్పాటు చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనుల బోర్డును ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ నెమలికల్లు గ్రామ సచివాలయ పరిధిలోని నెమలికల్లు, మండెపూడి గ్రామాలకు 43.68 కోట్ల రూపాయలు సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనుల రూపంలో అందించారన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల జేసీఎస్ కన్వీనర్ నాయుడు రాంబాబు, సర్పంచ్ కోపూరి రాంబాబు, వైఎస్సార్‌సీపీ నాయకులు శ్రీనివాసరెడ్డితో పాటు నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

ఎర్రబాలెం సచివాలయం–3లో
వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం

ఇంటి ముంగిటకే పరిపాలన

రాజుపాలెం: జిల్లా యంత్రాంగాన్నే మీ ఇంటి ముందుకు తీసుకొచ్చి పరిపాలన చేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌కి మరలా అవకాశం కల్పించాలని వైఎస్సార్ సీపీ సీనియర్ నాయుకులు పక్కాల సూరిబాబు గ్రామస్తులను కోరారు. మండలంలోని ఉప్పలపాడులో మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ మర్రి సుబ్బారెడ్డి అధ్యక్షతన వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. గ్రామ సచివాలయంలో అభివృద్ధి, సంక్షేమ పథకాల లబ్ధిని వివరిస్తూ ఏర్పాటు చేసిన డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరించారు. ప్రధాన కూడలిలో వైఎస్సార్ సీపీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో లాయర్ సూరిబాబు మాట్లాడుతూ రాష్ట్రంలో పేదలకు మేలు జరగాలన్నా బడుగు, బలహీన వర్గాలకు చెందిన పిల్లలు ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నా మరలా జగన్న ప్రభుత్వం కావాలన్నారు. సీఎం జగన్‌ను, మంత్రి రాంబాబును దీవించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ తేలుకుట్ల రాజేశ్వరిచంద్రమౌళి, సర్పంచ్ రామావతు మేరీబాయి, ఎంపీటీసీ వేల్పుల భద్రారెడ్డి, స్కూల్ కమిటీ చైర్మన్ వేల్పుల శ్రీను, వేల్పుల లక్ష్మయ్య, మాజీ ఎంపీపీ వెంకటేశ్వర్లు, ఏబీ మాజీ సొసైటీ అధ్యక్షులు లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

పారదర్శకంగా సంక్షేమం అందాలంటే జగన్ రావాలి

- సత్తెనపల్లి మాజీ శాసనసభ్యుడు యర్రం వెంకటేశ్వర రెడ్డి
- రెంటపాళ్లలో అట్టహాసంగా 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమం

సత్తెనపల్లి: కులాలు, మతాలు, పార్టీలు, రాజకీయాలకు అతీతంగా అర్హులైన పేద వర్గాలకు పారదర్శకంగా అభివృద్ధి, సంక్షేమం అందాలంటే ముఖ్యమంత్రిగా మళ్లీ వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి రావాలని సత్తెనపల్లి మాజీ శాసనసభ్యుడు యర్రం వెంకటేశ్వరరెడ్డి అన్నారు. రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు ఆదేశాల మేరకు సత్తెనపల్లి మండలం రెంటపాళ్ల గ్రామంలో శుక్రవారం నిర్వహించిన 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. గర్భంలో ఉన్న శిశువు నుంచి మంచంపై ఉన్న వృద్ధుల వరకు సంక్షేమాన్ని అందిస్తూ చిన్న వయసులోనే ప్రజల మన్ననలు పొందుతున్న ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్‌రెడ్డి చరిత్రలో నిలుస్తారన్నారు. ఆంధ్రప్రదేశ్ విద్యార్థుల ప్రతిభ పాటవాలు అమెరికాలో గుర్తింపు పొందడం అభినందనీయమన్నారు. ముందుగా నాలుగున్నర ఏళ్లలో రెంటపాళ్లలో జరిగిన రూ.34,82,43,865 అభివృద్ధి, సంక్షేమ బోర్డును ఆవిష్కరించారు. వైఎస్సార్ సీపీ జెండాను ఎగురవేశారు. అనంతరం అక్కడే బసకు ఉపక్రమించారు. కార్యక్రమంలో వ్యవసాయ సలహా మండలి రాష్ట్ర కమిటీ సభ్యుడు కళ్ళం విజయభాస్కర రెడ్డి, పాకాలపాడు పీఏసీఎస్ అధ్యక్షుడు కొర్లకుంట వెంకటేశ్వర్లు, సర్పంచ్ ఏకుల మనీసా, ఎంపీటీసీ నక్కా పద్మ, ఉపసర్పంచ్ కొర్లకుంట నాగమల్లేశ్వరరావు, మండల నాయకులు కొమెర వీరాంజనేయులు, చల్లా శ్రీనివాసరావు, పల్లె గాబ్రీయేలు, ఏకుల మత్తయ్య, జాను సైదులు, జేసీఎస్ ఇన్‌చార్జ్ బొంతు వెంకటరెడ్డి, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు చిలకా జైపాల్, సంకటి శ్యామసన్, నందిగామ యల్లమంద, పార్టీ నాయకులు, కార్యకర్తలు, సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు పాల్గొన్నారు.



అభివృద్ధి, సంక్షేమ బోర్డును ఆవిష్కరిస్తున్న మాజీ ఎమ్మెల్యే యర్రం వెంకటేశ్వరరెడ్డి

ఎయిడ్స్‌పై అవగాహన సదస్సు

సత్తెనపల్లి: ఎయిడ్స్ అంటువ్యాధి కాదని అంటించుకునే వ్యాధి అని సత్తెనపల్లి ఐసీడీఎస్ ప్రాజెక్ట్ సీడీపీఓ టీ శ్రీలత అన్నారు. ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో హెల్ప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు శుక్రవారం నిర్వహించిన అవగాహన సదస్సులో ఆమె మాట్లాడారు. సదస్సుకు కళాశాల ప్రిన్సిపాల్ రామచంద్రరావు అధ్యక్షత వహించారు. ఆమె మాట్లాడుతూ యువత దేశ సంపద అని, వారు సన్మార్గంలో ముందుకు నడవాలన్నారు. ఎయిడ్స్ వ్యాధి పట్ల అవగాహన కలిగి దానిని అరికట్టడంలో యువత పాత్ర చాలా కీలకమన్నారు. అడిషనల్ సీడీపీఓ సంతోషకుమారి మాట్లాడుతూ మానవాళి మనుగడకు పెను సవాలుగా మారిన ఎయిడ్స్ గురించి ఎన్నో అపోహలు, అనుమానాలు, భయాలు చోటు చేసుకుంటున్నాయన్నారు. హెల్ప్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కంచర్ల బుల్లిబాబు మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల పట్ల వివక్షను చూపకుండా వారిలో ధైర్యాన్ని నింపుదామన్నారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ప్రమీల, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మాట్లాడుతున్న సీడీపీఓ శ్రీలత



వేద కళాశాలలో రిబ్బన్ ఆకారంలో విద్యార్థినులు

యువత క్రియాశీలకంగా పని చేయాలి..

ఎయిడ్స్ గురించి ప్రజలకు అవగాహన కల్పించడంలో యువత క్రియాశీలకంగా పనిచేయాలని వేద నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ మామిడి మాలతీ అన్నారు. శుక్రవారం ప్రపంచ ఎయిడ్స్ నిర్మూలన దినోత్సవం సందర్భంగా కళాశాలలో విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ ఎయిడ్స్‌కి మందు లేదని నివారణే మార్గమన్నారు. అనంతరం జీఎన్ఎం విద్యార్థినులు రిబ్బన్ ఆకారంలో ఏర్పడి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో నర్సింగ్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ఎయిడ్స్ మహమ్మారిని తరిమేద్దాం

బెల్లంకొండ: ఎయిడ్స్ మహమ్మారిని సమాజం నుంచి పారద్రోలుదామని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్స్‌పల్ బి.ఉమాదేవి తెలిపారు. శుక్రవారం ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలో విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రపంచంలో ఎక్కువగా 15–25 సంవత్సరాల వయస్సు గల వారే ఎయిడ్స్ మహమ్మారి బారిన పడుతున్నారని ప్రపంచ ఆరోగ్య సంస్థ చెబుతుందని తెలిపారు. ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల లెక్కల ప్రకారం ప్రపంచంలో భారత దేశం 3వ స్థానంలో ఉండగా, దేశంలో మన రాష్ట్రం 2వ స్థానంలో ఉందని తెలిపారు. ఉండాలని పిలుపునిచ్చారు. ప్రతి వారు ఎయిడ్స్‌పై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. అనంతరం ప్రధాన సెంటర్‌లో విద్యార్థులు మానవహారంగా ఏర్పడి నినాదాలు చేశారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామింగ్ ఆఫీసర్ లక్ష్మీసులోచన, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

క్రీడల్లో రాణించాలి

దాచేపల్లి : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఆడుదాం ఆంధ్రా ద్వారా గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడాకారులు ప్రతిభ కనబర్చాలని ప్రత్యేక అధికారి, డీపీవో భాస్కర్‌రెడ్డి అన్నారు. ఆడుదాం ఆంధ్రా నిర్వహణలో భాగంగా సచివాలయాలకు క్రికెట్ కిట్లు, షటిల్ బ్యాట్స్, బాల్స్‌ను స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం అందజేశారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ఆడుదాం ఆంధ్రా కార్యక్రమం చేపట్టారని, ప్రతిభవంతులైన క్రీడాకారులు ఈ కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ కటకం జయశ్రీ, జెడ్పీటీసీ ప్రకాష్‌రెడ్డి, ఎంపీడీవో శోభారాణి, ఎంఈవో పినాకపాణి, ఈవోపీఆర్డీ జోషిబాబు, పంచాయతీ కార్యదర్శి నాగేంద్ల రత్నం పాల్గొన్నారు.

బీసీ, ఎస్సీ బాలుర వసతి గృహాల్లో తనిఖీలు

సత్తెనపల్లి: సీనియర్ సివిల్ జడ్జి, మండల న్యాయ సేవాధికార కమిటీ చైర్మన్ డీ నాగవెంకటలక్ష్మి ఆదేశాల మేరకు సత్తెనపల్లి న్యాయస్థానాల పరిధిలోని నాలుగు బాలుర సంక్షేమ వసతి గృహాల్లో పారాలీగల్ వలంటీర్ల బృందం శుక్రవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించింది. పట్టణం, రాజుపాలెం, క్రోసూరులలో బీసీ బాలుర వసతి గృహలలో తనిఖీలు నిర్వహించగా వసతులు చాలా మేరకు పర్వాలేదని, చిన్న, చిన్న లోపాలు ఉన్నట్లు గుర్తించి వాటిని త్వరితగతిన పూర్తి చేయలన్నారు. అచ్చంపేటలో ఎస్సీ బాలుర వసతి గృహంలో తనిఖీలు నిర్వహించి అక్కడ అనేక లోపాలు ఉన్నాయని, వాటిని న్యాయమూర్తి దృష్టికి తీసుకువచ్చారు. న్యాయమూర్తి పలు సూచనలు చేయడమే కాక మరలా లీగల్ టీమ్ వచ్చేలోగా పరిష్కరించాలని ఆదేశాలు జారీ చేసినట్లు పారాలీగల్ వలంటీర్లు షేక్ సుభాని, షేక్ ఖజావలిలు తెలిపారు.

శిశు ఆధార్ కేంద్రం ఏర్పాటు

గురజాల : శిశు ఆధార్ కేంద్రం ఏర్పాటు చేసి చిన్నారులకు ఆధార్ కార్డులను నమోదు చేశారు. స్థానిక పెట్రోలు బంక్ నందు గల అంగన్‌వాడీ కేంద్రం పరిధిలో పుట్టిన చిన్నారులకు ఆధార్ నమోదు చేయడం జరుగుతుందని పులిపాడు సీఎస్‌సీ సెంటర్ నిర్వాహకుడు ఎల్ అమరయ్య తెలిపారు.

యోగా రాష్ట్ర జట్టుకు కస్తూర్బా విద్యార్థిని



మిట్టగుడిపాడు(రెంటచింతల): యోగ సాధనతో మానసిక, శారీరక ఆరోగ్యం పెంపొందించుకుని కాపాడుకోవచ్చని ఎంపీపీ దాసరి చౌడేశ్వరి, ఎంపీడీఓ యార్ల మహాలక్ష్మి అన్నారు. శుక్రవారం మండలంలోని మిట్టగుడి పాడు గ్రామంలోని కస్తూర్బా పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న బి.చందును రాష్ట్ర అండర్–14 యోగా జట్టుకు ఎంపిక చేసినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ జయంతి తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాలలో రాష్ట్ర యోగా జట్టుకు ఎంపికైన చందుకు, యోగా టీచర్ కళ్యాణిలకు ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఎంపీపీ దాసరి చౌడేశ్వరి, ఎంపీడీఓ యార్ల మహాలక్ష్మి వారిని దుశ్శాలువలతో సన్మానించి, అభినందించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి సర్పంచ్ గొట్టం వెంకటేశ్వరరెడ్డి, ఉపాధ్యాయినులు, విద్యార్థినులు తదితరులున్నారు.

రైతుల ఆర్థికాభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం



మోటార్లు, పంపుసెట్లు పంపిణీ చేస్తున్న మంత్రి అంబటి రాంబాబు

- రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు
- వైఎస్సార్ జలకళ పథకం కింద రైతులకు మోటార్లు, పంపుసెట్లు పంపిణీ

సత్తెనపల్లి: రైతుల ఆర్థికాభివృద్ధే ప్రభుత్వం ధ్యేయంగా పెట్టుకొని పనిచేస్తుందని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు అన్నారు. పట్టణంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయం వద్ద శుక్రవారం వైఎస్సార్ జలకళ పథకం కింద రైతులకు మోటార్లు, పంపుసెట్ల పంపిణీలో ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మంత్రి అంబటి రాంబాబు మాట్లాడుతూ నియోజకవర్గంలో వైఎస్సార్ జలకళ పథకం చిన్న, సన్నకారు రైతులకు వరంగా మారిందన్నారు. 5 ఎకరాలు భూమి ఉన్న రైతులకు బోర్ డ్రిల్లింగ్ చేయడంతో పాటు మోటార్, పంపుసెట్లు అందించడం జరుగుతుందన్నారు. అర్హత కలిగిన రైతులు దరఖాస్తు చేసుకుంటే మంజూరు చేయిస్తామన్నారు. ఎంపీడీవో జీవీ సత్యనారాయణ మాట్లాడుతూ సత్తెనపల్లి మండల పరిధిలో జలకళ పథకం 165 మందికి వర్తింప చేసేందుకు పరిపాలన అనుమతులు లభించాయన్నారు. అందులో 34 మందికి బోర్ వెల్స్ వేయించడం జరిగిందన్నారు. 19 మంది రైతులకు విద్యుత్ సరఫరా కూడా ఏర్పాటు చేశారన్నారు. మొదటి విడతగా 9 మంది రైతులకు మోటర్లు, పంపుసెట్లను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ సలహా మండలి రాష్ట్ర కమిటీ సభ్యుడు కళ్ళం విజయ భాస్కర్ రెడ్డి, వాణిజ్య విభాగం జిల్లా అధ్యక్షుడు అచ్యుత శివప్రసాద్, లక్కరాజుగార్లపాడు మాజీ సర్పంచ్ గోపిదేశి శివయ్య, ఈవోపీఆర్డీ దయాసాగర్, ఏపీడీ పాత్తూరి వెంకటనారాయణ, ప్రజా ప్రతినిధులు, రైతులు, ఎన్ఆర్‌ఈజీఎస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

మళ్లీ జగనన్నే సీఎం కావాలన్నది ప్రజల స్థిరనిర్ణయం



ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలంటే పుస్తకం పంపిణీ చేస్తున్న మండల కన్వీనర్ రాఘవరెడ్డి

నకరికల్లు: రాష్ట్ర ముఖ్యమంత్రిగా జగన్ ఉంటేనే సంక్షేమ, అభివృద్ధి ఫలాలు ప్రజలకు పారదర్శంగా అందుతాయని ప్రజలు విశ్వసిస్తున్నారని వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ భవనం రాఘవరెడ్డి అన్నారు. స్థానిక సచివాలయం–1 పరిధిలో శుక్రవారం పాతూరు నుంచి పలువార్డులలో గడప గడపకు పర్యటించారు. ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలంటే పుస్తకాలు ప్రజలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధి ఎంత ముఖ్యమో సంక్షేమం అంతే ముఖ్యం అనే నినాదంతో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారని అన్నారు. విద్య, వైద్య, సంక్షేమ, అభివృద్ధి ఫథకాలు, రైతులు, యువతకు ఉద్యోగ కల్పన, వృద్ధులు, వితంతువులు ఇలా ప్రతి దశలోను జగనన్న సంక్షేమ లబ్ధి ప్రజలకు చేరుతూనే ఉందన్నారు. రాబోయే ఎన్నికల్లో జగనన్ననే ముఖ్యమంత్రిగా చేసుకోవాలని ప్రజలు స్థిర నిర్ణయంతో ఉన్నారని అన్నారు. కార్యక్రమంలో జేసీఎస్ మండల కన్వీనర్, వైస్ ఎంపీపీలు మేడం ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, దూదేకుల హుస్సేన్‌బిబాషా, శాగం చంద్రశేఖర్‌రెడ్డి, షేక్ సలీల్, మాజీ సర్పంచ్ తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు, పీఏంసీ చైర్మన్ మస్తాన్‌వలి, శ్రీనివాసరావు, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

మిరపలో వేరుకుళ్లు తెగులుకు సస్యరక్షణ



చాగల్లు గ్రామంలో మిర్చిపంటను పరిశీలిస్తున్న ఉద్యానవన అధికారి డి.నవీన్‌కుమార్

నకరికల్లు/రాజుపాలెం: వర్షాభావ పరిస్థితుల కారణంగా భూమిలో వేడిపెరిగి మిరపలో వేరుకుళ్లు తెగులు వస్తుందని ఉద్యాన అధికారి డి.నవీన్‌కుమార్ తెలిపారు. నకరికల్లు, రాజుపాలెం మండలాల్లోని గ్రామాల్లో మిర్చిపంటను శుక్రవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం డ్రైరూట్ రాట్ తెగులు మిర్చిని ఆశిస్తుందన్నారు. దీనివలన పంటనష్టం వాటిల్లే ప్రమాదం ఉందన్నారు. వేరుకుళ్లు తెగులు నివారణకు రెడోమిల్ 2 గ్రాములు లీటరు నీటికి కలిపి మొక్క పాదళ్లలో పోసి నివారించుకోవచ్చని తెలిపారు. ఆయా మందులను నిర్ణయించిన మోతాదు మేరకే వినియోగించి వేరుకుళ్లు నుంచి మిర్చిపంటను కాపాడుకోవాలని రైతులకు సూచించారు. తెల్లదోమ నివారణకు పసుపు అట్టలను పెట్టుకోవాలని సూచించారు. పత్తిపంట కాలం ముగిసిన రైతులు పత్తిని తీసివేయడం వలన తెల్లదోమను నివారించవచ్చని తెలిపారు. కార్యక్రమంలో రైతులు, సిబ్బంది పాల్గొన్నారు.

కుటుంబ నియంత్రణ పాటించండి



కుటుంబ నియంత్రణ పట్ల ఇంటింటికీ అవగాహన కల్పిస్తున్న వైద్యాధికారులు, సిబ్బంది

పీసపాడు(క్రోసూరు): డిసెంబర్ 4వ తేదీ వరకు జరిగే వేసెక్టమీ పక్షోత్సవాలు పురస్కరించుకొని మండలంలోని పీసపాడు గ్రామంలో పంచాయతీ కార్యాలయం నుంచి మెయిన్ బజార్ వరకు ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా కోత కుట్టులేని శస్త్ర చికిత్స వేసెక్టమీ, కుటుంబ నియంత్రణ పాటించండి–పురుషులు వేసెక్టమీ ఆపరేషన్ చేయించుకోండి అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మహమ్మద్ షాద్ మాట్లాడుతూ వేసెక్టమీ మగవారికి సురక్షితమైన కుటుంబ నియంత్రణ శస్త్రచికిత్స అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆరోగ్య విస్తరణాధికారి శిఖా శాంసన్ మాట్లాడుతూ ఆరోగ్యవంతమైన తల్లి, బిడ్డకు భర్త కుటుంబనియంత్రణ ప్రధాన కర్తవ్యమని పేర్కొన్నారు. ప్రభుత్వం వేసక్టమీ చేయించుకున్న వారికి రూ.1,450 ప్రోత్సాహకం ఇస్తుందని పేర్కొన్నారు కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్త, మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్లు, 104 సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

ప్రత్యేక అవసరాల విద్యార్థులకు ట్యాబ్‌ల పంపిణీ

క్రోసూరు: క్రోసూరు జెడ్పీపాఠశాలలోని భవిత కేంద్రంలో ప్రత్యేక అవసరాల ఎనిమిదవ తరగతి విద్యార్థులకు శుక్రవారం ట్యాబ్‌లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓలు ఏకుల ప్రసాదరావు, గణేష్, పాఠశాల హెచ్‌ఎం రామాంజనేయులు పాల్గొన్నారు. ఏకుల ప్రసాదరావు మాట్లాడుతూ ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలని సద్వినియోగపరుచుకొని బాగా చదువుకోవాలన్నారు. వైకల్యం చదువుకు అడ్డు కాదని, పట్టుదల, కృషి ఉంటే అన్ని సమస్యలు అధిగమించవచ్చునని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నశీమా బేగం, శ్వేత, వెంకటరత్నంలకు కూడా ట్యాబ్‌లు అందించటం జరిగిందన్నారు.



ట్యాబ్‌లు అందచేస్తున్న ఎంఈవోలు ఏకుల ప్రసాదరావు, గణేష్, ఉపాధ్యాయులు